## క్లుప్తంగా

### రథయాత్రను జయప్రదం చేయండి



ఏటూరునాగారం: ఈ నెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా అదిఆబాద్ జిల్లా నుంచి విశారదన్ మహారాజ్ నిర్వహించే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను జయప్రదం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రాజ్యాధికారం కోసం విశారదన్ మహారాజు చేపట్టిన రథయాత్ర పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రథయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, గణపతి, జగన్, చిరంజీవి, వెంకటేష్, సాయి కుమార్, కిషోర్ , ఆనంద్ అజయ్ తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ



టేకుమట్ల : మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒరంగంటి శేఖర్, మాజీ సర్పంచ్ సదాకర్ తల్లి భూలోకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, వారికి మనోధైర్యాన్ని కల్పించి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, మాదం కొమురయ్య, కత్తి సంపత్, వెంకటరాజిరెడ్డి, శ్రీనివాస్, శంకర్, రాజయ్య, తదితరులు ఉన్నారు.

### వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



కాళేశ్వరం : మహదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మాపూర్ గుట్టపై వెలిసిన శ్రీమందరగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీభూ నీలాదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని దేవస్థానం అర్చకులు తిరునగరి నవీన్‌చారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకను తిలకించేందుకు తెలంగాణ, మహారాష్ట్రల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ వేలాన్ని వెన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ. 8వేలకు దక్కించుకున్నాడు. ఆలయ అధికారులు, అర్చకులు అతడిని సన్మానించి తీర్థప్రసాదం అందజేశారు. అంతకు ముందు శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసింది. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాజబాపు, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీపీ రాణిబాయి పాల్గొన్నారు.

### సన్న బియ్యం పంపిణీ



మల్హర్ : మండలంలోని పాత రుద్రారం గ్రామంలో పేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సన్న బియ్యాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, నాయకులు చిగురు సదయ్య, చంద్రమోహన్, చంద్రగిరి అశోక్, లింగయ్య, సురేష్, గట్టయ్య, నగరపు ప్రభాకర్, జాడి రాజయ్య పాల్గొన్నారు.

**కన్నెపల్లిలో..**

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కన్నెపల్లి (మెట్టుపల్లి) గ్రామంలోని రేషన్ షాపులో ఆదివారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభారవీందర్‌రెడ్డి, లోకుల పోశం, డీలర్ వెంకటరెడ్డి, మాజీ వార్డు మెంబర్ మొగిలి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# వైభవంగా రాములోరి కల్యాణం

ఏటూరునాగారం : ఏటూరునాగారంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణం ఆదివారం కనులపండవగా జరిగింది. ఉదయం నుంచే ధ్వజారోహణ భేరి పూజ, దేవత ఆహ్వానం, హోమాలతో కల్యాణం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 12.05 గంటలకు కల్యాణం జరిగింది. ఆలయ అర్చకులు నాగేశ్వరావుశర్మ అధ్వర్యంలో మరో ముగ్గురు వేద పండితులు వేదమంత్రాలతో కళ్యాణాన్ని జరిపించగా వందలాదిగా భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్య అతిథులుగా ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, మంత్రి సీతక్క ఓఎస్డీ నూతి మధుసూదన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇరుసవడ్ల వెంకన్న, పలు పార్టీలకు చెందిన నాయకులు, పుర ప్రముఖులు, వ్యాపారవర్గాలకు చెందిన వారు పాల్గొని రాములోరి కళ్యాణాన్ని తిలకించారు. కల్యాణానికి హాజరైన ప్రతి భక్తునికి వడపప్పు, పానకం, పులిహోర ప్రసాదాలను అందించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహాన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సమకూర్చారు. స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ తమ బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. వేద పండితులు యల్లాప్రగడ మణికంఠశర్మ, ప్రసన్న, నాగేశ్వరరావు శర్మ, వెంకటనారాయణశర్మ, రాధాకృష్ణశర్మల నేతృత్వంలో కల్యాణం నిర్వహించారు.

**వాజేడు:** మండల పరిధిలోని వాజేడు, చీకుపల్లి, పేరూరు, చంద్రుపట్ల, ధర్మారం, పెద్దగొల్లగూడెం, శ్రీరాంనగర్, మొరుమూరు, జగన్నాథపురం, ఏడ్జర్లపల్లి గ్రామాల్లో సీతా రాముల కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పెళ్లి తంతును పూజారులు శాస్త్రోక్తంగా జరిపించారు.

**వెంకటాపురం(కె) :** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలోని రెవెన్యూ క్వార్టర్స్ ఆవరణంలోని కల్యాణ మండపంలో, అలాగే గొల్లగూడెం, పాత్రాపురం, సూరవీడు, ఎదిర మరికాల, బర్లగూడెం, ఆలుబాక, రామచంద్రాపురం గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు.



గోవిందరావుపేట : పస్రాలో కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

**ములుగు రూరల్:** మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లి, ఇంచర్ల, బండారుపల్లి, కాశిందేవిపేట, దేవగిరిపట్నం , చిన్నగుంటూర్‌పల్లి గ్రామాలలో వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం రాములవారి కళ్యాణం సందర్భంగా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. మహ్మద్‌గౌస్‌పల్లిలో నిమ్మటూరు శ్రీనివాస్‌శర్మ స్వామివారి ళ్యాణం జరిపించారు. ఇంచర్ల శివారులోని రామస్వామి గుట్టపై కొలువైన రాములవారి కల్యాణానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు.

**ఎస్ఎస్‌తాడ్వాయి :** మండలంలో సీతారాముల కల్యాణ వేడుకలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నార్లాపూర్, వెంగ్లాపూర్, ఊరట్టం, కొత్తూరు కాలనీ, కాటాపూర్, దామెవారయి, బీరెల్లి, కామారం(పీటీ), తాడ్వాయి, నర్సింగాపూర్, ఇందిరాగనర్ గ్రామాల్లో కల్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు.

**కన్నాయిగూడెం:** మండలంలో బుట్టాయిగూడెం, ముప్పనపల్లి, గూర్రేవుల ,సింగారం లక్ష్మీపురం, తుపాకులగూడెం గ్రామాల్లో వైభవంగా సీతారాముల కల్యాణం జరిగింది. ముప్పనపల్లిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**వెంకటాపురం (ఎం):** మండల కేంద్రంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబా రఘునాథాచార్యుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఉత్సవాల్లో ఆలయ చైర్మన్ నరెడ్ల భాస్కర్, స్థానిక ఎస్సై జక్కుల సతీష్, గ్రామ ప్రముఖులు ఐలయ్య, రవి, వీరమల్లు, రామకృష్ణ మహేందర్ పాల్గొన్నారు.

**గోవిందరావుపేట :** మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, దుంపెల్లిగూడెం, పస్రా, కర్లపల్లి, లక్ష్మీపురం, బుస్సాపూర్ గ్రామాల్లోని ఆలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో స్వామి వారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు.

**మంగపేట:** మండలంలోని బోరునర్సాపురంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నర్రా శ్రీధర్, కమలాపుర, రామాలయం, చెరుపల్లి కోదండ రామాలయం, మల్లూరు, రమణక్కపేట, రాజుపేట, నర్సింహాసాగర్ తదితర గ్రామాల్లో రామాలయం, అభయాంజనేయ స్వామి ఆలయాల్లో నిర్వాహకులు చలువ పందిళ్లు ఏర్పాటు చేసి శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పుర ప్రముఖులు సుదర్శన్ నాయుడు, రామ్మోహన్, నారాయణ, కిశోర్, సదాశివుడు పాల్గొన్నారు.



ములుగు : రామాలయంలో భక్తులకు తాళి చూపిస్తున్న పూజారి శ్రీనివాసాచార్యులు



మంగపేట : కమలాపురంలో రామాలయంలో సీతారాముల కల్యాణానికి తరలివచ్చిన భక్తులు



వాజేడు : పేరూరులో కల్యాణ వేడుకల్లో..



వాజేడు : చీకుపల్లిలో తాళి చూపిస్తున్న పూజారులు



మంగపేట : భక్తులకు తలంబ్రాలు పంపిణీ చేస్తున్న ఆలయ పూజారి



ఏటూరునాగారం : భక్తులకు హారతి ఇస్తున్న అర్చకుడు



వాజేడు : వాజేడులో కల్యాణం జరిపిస్తూ..



వెంకటాపురం(కె) : అప్పాలవారి వీధిలో..



ములుగు రూరల్ : మహ్మద్‌గౌస్‌పల్లిలో మంగళ సూత్రాన్ని భక్తులకు చూపుతున్న పూజారి



కన్నాయిగూడెం : గూర్రేవులలో..



మంగపేట : కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు



మంగపేట : తలంబ్రాలు, పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఆలయ చైర్మన్ దంపతులు



మంగపేట : కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**ములుగు రూరల్:** జిల్లా కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి పార్టీ జెండాను జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారం సాధించడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, అజ్మీర క్రిష్ణవేణి నాయక్, భూక్య జవహర్‌లాల్, గిరిజన మో ర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్త సురేందర్, స్వరూప, రవీంద్రాచారి పాల్గొన్నారు.

**ఏటూరునాగారం :** మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. నాయకులు రామరాజు, జనార్ధన్, రాజశేఖర్, కృష్ణ, నరేష్ తదితరులు ఉన్నారు.

**వాజేడు:** మండల కేంద్రంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో కందుల రామ్‌కిషోర్, సీతారామ రాజు, యాలం సుబ్బయ్య, కృష్ణమూర్తి, సోమరాజు, వినోద్‌కుమార్, శ్రీను, శేషు తదితరులున్నారు.



ములుగు రూరల్ : జెండా ఆవిష్కరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు బలరాం

**వెంకటాపురం(కె):** స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణం సమీపంలో పార్టీ జెండాను బీజేపీ జిల్లా నాయకుడు అట్లూరి రఘురామ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బోల్లే సునీల్, విజయ్, సంతోష్, కిషన్, ఈశ్వరావు, సతీష్, మురళి, రమేష్ , నాగేంద్రబాబు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు



వాజేడు: పార్టీ జెండా ఎగురవేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు జగపతిబాబు



వెంకటాపురం(కె): జెండాకు వందనం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

# లబ్ధిదారులకు ఇళ్లు అందేనా ?

- పిల్లర్ల దశలో 19 డబుల్‌బెడ్రూం ఇళ్లు
- నత్తనడకన ఇళ్ల నిర్మాణం
- జాడలేని కాంట్రాక్టర్



పిల్లర్లతో దర్శనమిస్తున్న డబుల్‌బెడ్రూం ఇళ్లు

వాజేడు : పేదలకు నీడ కల్పించడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల పథకం పిల్లర్ల దశలోనే ఉంది. మండలంలోని పూసూరు గ్రామపంచాయతీ పరిధిలో 30 ఇళ్లను మంజూరు చేసి కాంట్రాక్టర్‌కు అప్పగించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ వాటి నిర్మాణం ప్రారంభించి నత్త నడకన సాగించాడు. దీంతో కొన్ని పూర్తి కాగా, మరికొన్ని ఇళ్లు పిల్లర్ల దశలోనే ఉన్నాయి. పూసూరులో ఇళ్ల కోసం మిషన్ భగీరథ ఫిల్టర్‌బెడ్ సమీపంలో 30 ఇళ్లకు శంకుస్థాపన చేసి పునాదులు తీసి పిల్లర్లు వేశారు. ఆ తర్వాత సదరు కాంట్రాక్టర్ నిర్మాణాలను కొనసాగించకుండా వదిలేశాడు. దీంతో ఇళ్ల నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయింది. నిర్మాణాలు పూర్తి చేస్తే తమకు ఇళ్లు వస్తాయని ఆశించిన లబ్ధిదారుల ఆశలు అడియాశలుగానే మారాయి.

**జాడలేని కాంట్రాక్టర్**

డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ జాడ లేదు. వాటిని పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటు అధికారులకు కూడా ఆ ఊసే లేదు. మొత్తం 30 ఇళ్లకు గాను 19 ఇళ్లకు సంబంధించి పిల్లర్లు వేసి వదిలేశారు. వీటి నిర్మాణాలను పూర్తి చేయించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో కాంట్రాక్టర్ పూర్తి చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లు

**ఈ ప్రభుత్వమైనా పూర్తి చేయాలి**

బీఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రకటించడంతో ఇలా అర్ధంతరంగా నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసి తమకు ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ముందుగా సొంత స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో నిలిచిపోయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ స్థలంలో జరుగుతుండటంతో రెండో విడత నాటికి ప్రభుత్వం పూర్తి చేసి ఇస్తుందని ఆలోచిస్తున్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కాని విషయాన్ని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దృష్టికి కాంగ్రెస్ మండల నాయకులు తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందేలా చుడాలని కోరుతున్నారు.

**ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం..**



పూసూరు గ్రామ పంచాయతీలో అర్ధంతరంగా నిలిచి పోయిన డబుల్‌బెడ్రూం ఇళ్ల విషయాన్ని భద్రాచలం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. సీఎం దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేయించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

– తల్లాడి ఆదినారాయణ

# రైతు కుటుంబానికి చేయూత

కాటారం : మండల కేంద్రానికి చెందిన రైతు బొడ్డు సంజీవ్ అప్పుల బాధతో గతేడాది మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం చేయూతనందించారు. సంజీవ్ భార్య సుమలత, ఇద్దరు కుమారులను రైతు స్వరాజ్య వేదిక సభ్యులు పరామర్శించారు. రూ.40 వేలు ఆర్థికసాయంతో పాటు కిరాణా షాపు నిర్వహణకు, కుట్టు మిషన్ అందజేశారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య కిరాణం దుకాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి, ఐలయ్య, చల్లగరుగుల సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



సాయం చేస్తున్న సభ్యులు


**మిత్రుల ఆర్థికసాయం**

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలోని పెద్ద వాగు బ్రిడ్జి పై గత నెలలో జరిగిన ప్రమాదంలో మోత్కురి మౌనిక కుమారుడు మనుదీప్ తీవ్రంగా గాయపడ్డాడు. కాగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ఈ క్రమంలో తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలు మౌనిక కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలుసుకున్న 2007–08 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మనుదీప్ చికిత్స కోసం రూ.45,000 ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. తిప్పారపు కిరణ్, రోజా, తిప్పరపు సురేందర్, రంపిసా రాజేందర్, చాట్ల నరేష్, బత్తిని రాజు, శ్రీను, రాజు, ప్రశాంత్, లలిత, నాగరాణి, అరుణ, హారిక ఉన్నారు.

### ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

ఆత్మకూరు : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి స్వాగతం పలికారు.

### జార్జిరెడ్డి వర్ధంతి సభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కేయూ క్యాంపస్: జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈనెల 10 నుంచి 15 వరకు సభలను నిర్వహించనున్నారు. ఈమేరకు సభలను విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద సంఘం నాయకులు వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు, వి ద్యారంగ సమస్యలపై పోరాడిన జార్జిరెడ్డి ఆశయాలను సాధించాలని కోరారు. పీడీఎస్‌యూ జిల్లా కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.